



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 9, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 5 | వెల 4/-


## పాకిస్థాన్‌కు ఎఫ్-16 విమాన పరికరాలు.. భారత్ ఆందోళన



వాషింగ్టన్: పాకిస్థాన్‌కు ఎఫ్16 యుద్ధ విమాన పరికరాలను అమ్మేందుకు బైడెన్ సర్కార్ ఆమోదం తెలిపింది. సుమారు 450 మిలియన్ల డాలర్ల ఖరీదైన ఎఫ్-16 విమాన పరికరాలను అమ్మేందుకు అమెరికా సిద్ధమైంది. భవిష్యత్తులో పాక్‌ను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది. బుధవారం రిలీజ్‌చేసిన నోటిఫికేషన్‌లో అమెరికా కాంగ్రెస్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఎఫ్-16లతో పాటు సంబంధిత ఎక్విప్మెంట్‌ను సుమారు 450 మిలియన్ల డాలర్లకు అమ్మేందుకు ఆమోదం తెలిపినట్లు యూఎస్ కాంగ్రెస్ పేర్కొన్నది. ఈ అమ్మకానికి సంబంధించి డిఫెన్స్ సెక్యూర్టీ కొఆపరేషన్ ఏజెన్సీ ధ్రువీకరణ ప్రకటన చేసింది.

## బియ్యం ఎగుమతిపై 20 శాతం సుంకం

### కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల.. వరి విస్తీర్ణం తగ్గడమే కారణం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: బాస్మతీయేతర బియ్యంపై 20 శాతం ఎగుమతి సుంకాన్ని విధిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ జారీచేసింది. అయితే పార్‌బాయిల్డ్ బియ్యానికి మినహాయింపునిచ్చారు. దేశంలో ప్రస్తుత వానకాలం సీజన్‌లో వరి పంట విస్తీర్ణం తగ్గడం కారణంగా చూపింది. స్వదేశీ బియ్యం సరఫరాను మెరుగు పర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. వరిధాన్యం, పాలిష్ చేసిన బియ్యం, పాలిష్ చేయని బ్రౌన్ రైస్‌పై 20 శాతం కస్టమ్స్ సుంకం విధించనున్నట్టు రెవెన్యూ విభాగం జారీచేసిన నోటిఫికేషన్‌లో తెలియజేశారు. పార్‌బాయిల్డ్, బాస్మతీ బియ్యానికి మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చారు. 9వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు పడని కారణంగా మొత్తంగా దేశంలోని వరి విస్తీర్ణం 5.62 శాతం తగ్గి 383.99 లక్షల హెక్టార్లకు పడిపోయిందని కేంద్ర వ్యవసాయ శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయం వల్ల దక్షిణాది ముడిబియ్యం ఎగుమతిపై ప్రభావం పడుతుందని అఖిలభారత బియ్యం ఎగుమతిదార్ల సంఘం అధ్యక్షుడు నథీరాం గుప్తా అన్నారు. పార్‌బాయిల్డ్ బియ్యం ఎగుమతి మాత్రం పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.

## ఓటమికి భయపడొద్దు



- అధిగమించి పోరాడితే విజయం ఖాయం: రాహుల్
- రెండో రోజు 'భారత్ జోడో' యాత్ర
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- 118 మంది భారత యాత్రీలూ
- రాహుల్‌ను కలిసిన తెలంగాణ గవర్నర్
- తమిళిసై తండ్రి కుమరి అనంతన్

చెన్నై, సెప్టెంబరు 8 : ఓటమిని చూసి భయపడకూడదని.. దానిని అధిగమించి పోరాడితే విజయం చేకూరడం ఖాయమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. 'పరాజయానికి వ్యతిరేకంగా పోరాడితే పోయేదేమీ లేదు ఓటమి తప్ప' అంటూ కవితాత్మక ధోరణిలో వ్యాఖ్యానించారు. ఓటమిని తేలిగ్గా తీసుకునేలా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని, అలా ముందుకు సాగినప్పుడే విజయం సాధించగలుగుతామన్నారు. ఇది అన్ని విషయాల్లో అందరికీ వర్తిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పునరుజ్జీవం, ప్రజలతో మమేకం కావడానికి 'భారత్ జోడో యాత్ర' పేరుతో రాహుల్ బుధవారం కన్యాకుమారిలో ప్రారంభించిన పాదయాత్రను గురువారం రెండో రోజు ఉదయం 7.15 గంటలకు మొదలుపెట్టారు. 9.50కి సుశీంద్రం చేరుకున్న రాహుల్.. అక్కడున్న మహిళా స్వయం సహాయక బృందాలను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే 'భిన్నత్వంలో ఏకత్వం' అనే అంశంపై విద్యార్థులతో మాట్లాడారు. భారీగా తరలివచ్చిన విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన టీఎన్‌పీసీసీ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ గవర్నర్ తమిళిసై తండ్రి కుమరి అనంతన్ రాహుల్‌ను ఆప్యాయంగా పలుకరించారు. పాదయాత్రపై ఆయన పట్టుదల చూస్తుంటే రాజీవ్, ఇందిరాగాంధీ గుర్తుకొస్తున్నారంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మరోవైపు.. ఈ యాత్రలో రాహుల్ వెంట 118 మంది భారత యాత్రీలు, సీనియర్ నేతలు, కాంగ్రెస్ శ్రేణులతో పాటు మహిళలు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తెల్లని టీషర్టు, నలుపు ప్యాంట్ ధరించిన రాహుల్.. అందరితోనూ సరదాగా మాట్లాడుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఆయనకు స్వాగతం చెప్పేందుకు జనం రోడ్డుకిరువైపులా బారులు తీరారు. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. కొన్నిచోట్ల భద్రతా సిబ్బంది అభ్యంతరాలను తోసిపుచ్చి మరీ రాహుల్ తన కోసం వచ్చిన ప్రజల వద్దకెళ్లి మాట్లాడారు. కాగా.. జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)లో విఫలమయ్యానన్న మనస్తాపంతో 2017లో ఆత్మహత్యకు పాల్పడిన అనిత అనే విద్యార్థిని తండ్రి, సోదరులు రాహుల్‌ను కలుసుకుని నీట్ పరీక్ష నుంచి తమిళనాడును మినహాయించాలని, తమకు జరిగిన నష్టం మరెవరికీ జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కల్లూర్ కాంగ్రెస్ ఎంపీ ఎస్.జ్యోతిమణి వారిని ఆయన వద్దకు తీసుకెళ్లారు.

## ఎలిజబెత్ రాణి కన్నుమూత



- 10 రోజుల సంతాప దినాలు
- ప్రపంచ దేశాధినేతల సంతాపం
- రాజుగా చార్లెస్ బాధ్యతలు

లండన్, సెప్టెంబర్ 8: బ్రిటన్ మహారాణి రెండో ఎలిజబెత్ కన్నుమూశారు. ఆమె వయస్సు 96 సంవత్సరాలు. రాణి మరణవార్తను ఆమె నివాస భవనం బకింగ్‌హాం ప్యాలెస్ గురువారం సాయంత్రం ప్రకటించింది. బ్రిటన్‌ను అత్యధిక కాలం (70 ఏండ్లు) పరిపాలించిన మహారాణిగా ఎలిజబెత్ చరిత్రకెక్కారు. రాణి మరణంతో ఆమె కుమారుడు చార్లెస్.. బ్రిటన్‌తోపాటు 14 కామన్వెల్త్ దేశాలకు రాజుగా బాధ్యతలు చేపట్టారు. ఆమె మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం బకింగ్‌హాం ప్యాలెస్‌కు తీసుకురానున్నారు. తీవ్ర అనారోగ్యం పాలైన ఆమెను స్కాట్లాండ్‌లోని బల్మోరా రాజభవనంలో వైద్య పర్యవేక్షణలో ఉంచారు. వేసవి విడిది కోసం స్కాట్లాండ్ రాజభవనానికి వెళ్లిన క్వీన్ ఎలిజబెత్ అక్కడే తుదిశ్వాస విడిచారు. ఆమె భర్త ప్రిన్స్ ఫిలిప్ (99) గత ఏడాది ఏప్రిల్‌లో కన్నుమూశారు. వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, 20 మంది మనవళ్లు, మనవరాళ్లు, మునిమనవళ్లు ఉన్నారు. రాణి మరణంపై ప్రపంచ దేశాల నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బ్రిటన్‌తోపాటు కామన్వెల్త్ దేశాల్లో 10 రోజులపాటు సంతాప దినాలు పాటించనున్నారు. చివరి రోజున మహారాణి అంత్యక్రియలు నిర్వహిస్తారు.

### అత్యంత విషాదకరం: చార్లెస్

తమ తల్లి మరణం తనకు, తమ కుటుంబానికి అత్యంత విషాదకరమని కింగ్ చార్లెస్ పేర్కొన్నారు. క్వీన్ ఎలిజబెత్ ప్రపంచమంతా ప్రశంసించిన సార్వభౌమాధికారి, తమకు ఎంతో ప్రియమైన తల్లి అని వ్యాఖ్యానించారు. ఆమె మరణం బ్రిటన్, కామన్వెల్త్ దేశాలకు, ప్రపంచంలోని అసంఖ్యాకమైన

(మిగతా 2వ పేజీలో)



## బంగాళాఖాతంలో అల్పపీడనం

### రేపటి దాకా పలు జిల్లాల్లో భారీ వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 8 : బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. సముద్ర మట్టానికి ఏడున్నర కిలోమీటర్ల ఎత్తు వరకు ఈ అల్పపీడనం ప్రభావం కొనసాగుతుందని, ఇది రాగల 48 గంటల్లో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరానికి ఆనుకొని ఉన్న వాయవ్య బంగాళాఖాతం మీదుగా మరింత బలపడే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి జైసల్మేర్, భోపాల్, గోండియా, జగదల్‌పూర్, కళింగపట్నం మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతానికి వెళుతున్నదని తెలిపింది. ఒక ద్రోణి దక్షిణ కొంకణ్ నుం చి ఉత్తర కర్ణాటక, దక్షిణ తెలంగాణ, ఉత్తర కోస్తాంధ్ర మీదుగా బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతంలోని సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్నదని పేర్కొన్నది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో శనివారం వరకు హైదరాబాద్ సహా పలు జిల్లా ల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ఈ మేరకు మొదటి రెండు ప్రమాద హెచ్చరికలు జారీచేసింది. ఆ దిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలుపు తూ ఆరెంజ్ హెచ్చరిక జారీచేసింది. ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదంటూ ఎల్లో హెచ్చరిక జారీచేసింది.

## నీట్ ర్యాంకులు రాష్ట్రానికి గర్వకారణం

### మంత్రి సత్యవతి అభినందన



2లో



2లో

## కేసీఆర్ సర్కారును అపఖ్యాతి పాల్జేయాలని బీజేపీ కుట్ర: ఎమ్మెల్సీ కవిత

- బీజేపీ ప్రతినిధిగా గవర్నర్ వ్యాఖ్యలు.. పరిధి దాటి వ్యవహరిస్తున్నారు: మంత్రి సత్యవతి
- గవర్నర్ తమిళిసై తన హోదాకు తగ్గట్టు ప్రవర్తించాలి: మంత్రి నిరంజన్‌రెడ్డి
- రాజ్‌భవన్‌లో రాజకీయాలొద్దు: గంగుల.. బీజేపీకి లబ్ధి చేకూర్చాలని కుట్ర: జగదీశ్‌రెడ్డి
- కేసీఆర్ సర్కారును అపఖ్యాతి పాల్జేయాలని బీజేపీ కుట్ర: ఎమ్మెల్సీ కవిత

# భారత్ జోడో యాత్ర సంఘీభావం తెలిపిన ఐఎన్‌టియుసి



హుజూర్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 8 : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో గోపాలపురం ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద నుండి అసంఘటిత కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి దక్షిణ మధ్య రైల్వే జోనల్ మెంబర్ యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో గోపాలపురం ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద 150 కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించి సుమారు ఐదు కిలోమీటర్లు నడిచి హుజూర్ నగర్ ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద వరకు ర్యాలీ చేసి రాహుల్ గాంధీ పాదయాత్ర ద్విగ్విజయంగా కొనసాగాలని ఆంజనేయ స్వామిని కోరుకుంటున్నాని రాహుల్ గాంధీ పాదయాత్ర కి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామల శివారెడ్డి గోపాలపురం సర్పంచ్ నాగ సైదయ్య హుజూర్ నగర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ హుజూర్ నగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సైదా మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ ఉర్దండు ఐఎన్టియుసి నాయకులు బెల్లంకొండ గురవయ్య గౌడ్ ముక్కంటి యూత్ కాంగ్రెస్ నాయకులు కుక్కడపు మహేష్ రాము కాంగ్రెస్ పార్టీ నాయకులుమల్లన్న,సావిత్రి,అచ్చమ్మ,వీరయ్య మున్సిపల్ వార్డు మెంబర్స్ మరియు గోపాలపురం గ్రామ వార్డు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ సుధీర్ఘ పాదయాత్రకు సన్నద్ధమయ్యారని కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న భారత్ జోడో యాత్ర తమిళనాడులోని కన్యాకుమారి నుంచి బుధవారం సాయంత్రం ప్రారంభమైందని సుమారు 3,570 కి.మీ మేర భారత్ జోడో యాత్ర కొనసాగనుందని 12 రాష్ట్రాల్లో దాదాపు 148 రోజుల పాటు సాగే ఈ యాత్ర కోసం కాంగ్రెస్ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని ఈ యాత్రలో అగ్రనేతలతో సహా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని భారత్ జోడో యాత్రకు ముందు శ్రీపెరంబుదూర్‌లోని రాజీవ్ గాంధీ స్మారక చిహ్నం వద్ద కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పూలమాల వేసి నివాళులర్పించారని తెలిపారు.మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర సాగుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. రాహుల్ గాంధీకి ఆ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని భారతదేశ చరిత్రలో రాహుల్ పాదయాత్ర మైలురాయిగా నిలిచిపోతుందని వెల్లడించారు. దేశంలో విభజనవాద రాజకీయాలు, మతోన్మాదంతోపాటు పెరిగిపోతోన్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అసమానతలకు వ్యతిరేకంగా గళాన్ని వినిపించి దేశ ప్రజలను ఏకం చేసేందుకే ఈ యాత్ర చేపడుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు.

# మిర్యాలగూడలో బస్తీ దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ వార్త మిర్రర్ : పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే బస్తీ దవాఖాన లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నూతనంగా మంజూరైన బస్తి దవాఖాన మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, జిల్లా వైద్యాధికారి కొండలరావు లో కలిసి దవాఖానాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురికివాడల్లో నివసిస్తున్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, ఈ దవాఖాన లో ఉచితంగా వైద్యం అందించడం తో పాటు అన్ని రకాల మందులను రోగులకు ఉచితంగా అందించడం జరుగుతుందని వివిధ రకాల పరీక్షలు కూడా ఈ దహన లో చేస్తారని అన్నారు. కావున పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా బస్తి దావఖాన లో వైద్యం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, జడ్పీటిసి తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి భార్గవ్, కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, దుబ్బపల్లి వెంకమ్మ, ఉదయ భాస్కర్, డి ఎమ్ హెచ్ ఓ కేస రవి, డాక్టర్ శిరీష, నాగార్జున చారి, యాదగిరిరెడ్డి ,చిట్టిబాబు ,పెద్ది శ్రీనివాస్ గౌడ్ ,నవాబ్, గోవిందరెడ్డి , మధు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన వైతాళికుల కలల సాకరంకై రాజ్యాంగ రక్షణ సదస్సులు

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

## విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

## ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : భారత దేశపు అట్టడుగు వర్గాల అభ్యున్నతికై అనేక త్యాగాలు చేసి అసువులు బాసిన బహుజన వైతాళికుల కలల సాకారమే లక్ష్యంగా తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ తెలిపారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ జరిగిన టిపిఎస్ జేఏసీ, టిఎవైఎస్ సమావేశంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మను వాదాన్ని మళ్లీ ఈ దేశంలో కొనసాగించాలని కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకే ఈ నెల 21న ధర్మపురి లో రాజ్యాంగ రక్షణ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందని వెంటనే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కల్పించుకుని మంజూరైన రుణాల నిధులు విడుదల చేయించాలన్నారు.గత 46 రోజులుగా దీక్షలు చేస్తున్న విఆర్ఎ ల సమస్యలు పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పేట భాస్కర్ కోరారు.టిపిఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం ముఖ్య అతిథిగా పాల్గొనే రాజ్యాంగ రక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ ఆవిష్కరించి ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో టిపిఎస్ జేఏసీ,టిఎవైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్,బొనగిరి మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజయ్య,మాతంగి లక్ష్మణ్,జగిత్యాల,ధర్మపురి,కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్,దూడ భూమయ్య,బండి సుధాకర్,జాగర్ల రాజయ్య,అల్వాల్ల సురేష్,నక్క గంగారాం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు సహాయం అందించాలి

మిర్యాలగూడ వార్త మిర్రర్ : మిర్యాలగూడ పట్టణములోని స్థానిక జిల్లా పరిషత్ బకాల్ వాడ ఉన్నత పాఠశాలలో బుధవారం వసుధ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నోటు పుస్తకాలను మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు చేతులమీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. వసుధ ఫౌండేషన్ వారిని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గురుపూడి నారాయణరెడ్డి,అనభిమోజు నాగార్జున చారి ,ఎంఈఓ బాలాజీ నాయక్,వసుంధర ఫౌండేషన్ చైర్మన్ నాగసేన రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు .





## రాజగోపాల్ రెడ్డి పై ఉన్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేని టిఆర్ఎస్ నాయకులు

### బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్

యాదాద్రి వార్త విన్నర్ : బిజెపిపై మునుగోడు ప్రజల ఆదరణ చూసి టిఆర్ఎస్ పార్టీ ఓర్వలేక పోతుంది బిజెపిలో గొడవలు మొదలయ్యాయని రాజగోపాల్ రెడ్డి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు బిజెపిలో చేరిన నాయకులకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసిన మద్యం డబ్బు పంచిన మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం ఎవరు ఆపలేరని అన్నారు. ఏ ఎన్నికల్లో అయినా ప్రజల ఆదరణ పొందిన నాయకుడే విజయం సాధిస్తారని బిజెపి గెలుపు తథ్యమని అన్నారు బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్



## రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించిన సిపిఎం

చిట్యాల వార్తా మిర్రర్ : విద్యుత్ పోరాటం లో పోలీస్ కాల్పుల వల్ల తీవ్రంగా గాయపడి మరణించిన రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి ల వీర మరణాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం కేంద్రంలో సిపిఎం,రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో జరిపిన కా.రామకృష్ణ వర్ధంతి సభ కు హాజరై మాట్లాడారు. రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గా పని చేసిన రామకృష్ణ సామాన్య కుటుంబంలో జన్మించి ప్రజల కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. చరిత్ర లో నిలిచిపోయిన విద్యుత్ పోరాటం ఫలితంగానే మరోసారి చార్జీలు పెంచడానికి పాలకులు సహసించటం లేదని అన్నారు. వారి వీర మరణం తోనే పోరాటాలకు,త్యాగాలకు ఎర్రజండా ఎప్పుడూ వెనకడుగు వేయదని మరోసారి రుజువైందని చెప్పారు. ముందు గా రామ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య,నాయకులు పామనుగుల్ల అచ్చాలు,నారబోయ్న శ్రీనివాసులు, శీలా రాజయ్య,ఐతరాజు నర్సింహ,రజక వృత్తి దారుల సంఘం జిల్లా నాయకులు అక్కనపల్లి నాగయ్య,ఐతరాజు యాదయ్య,ఈసం రాజు,బిక్షం,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనం: హైదరాబాద్ మెట్రో ప్రత్యేక సేవలు

హైదరాబాద్ వార్త మిర్రర్ హైదరాబాద్: గణేశ్ నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రత్యేక సేవలు అందించనున్నట్లు ప్రకటించింది. శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల వరకు మెట్రో రైళ్లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈమేరకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి ఓ ప్రకటనలో విడుదల చేశారు. "ప్రయాణికుల రద్దీ దృష్ట్యా మెట్రో రైళ్ల సమయాన్ని పొడిగిస్తున్నాం. చివరి మెట్రో రైలు సెప్టెంబర్ 10న ఒంటిగంటకు ప్రారంభమై దాదాపు 2గంటల సమయంలో సంబంధిత స్టేషన్లకు చేరుకుంటుంది. తిరిగి ఉదయం 6గంటల నుంచి మెట్రో సేవలు యథావిధిగా నడుస్తాయి" అని ఆయన పేర్కొన్నారు.



## ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కోరుట్ల జడ్పీటిసి

కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్,జిల్లా సర్పంచ్ పోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి,ఎంపీటీసీ కృష్ణారెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి ,పడాల లచ్చయ్య యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కోరుట్లలోని అతిపెద్ద గణపతిని దర్శించుకున్న కోరుట్ల ఎమ్మెల్యే

కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలోని ప్రకాశం ఫ్రెండ్స్ యూత్ వారి ఆహ్వానం మేరకు వారి వినాయక మండలాపంలోని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, వైస్ చైర్మన్ గడ్డం మీది పవన్, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ,టిఆర్ఎస్ పార్టీ నాయకులుఆడేపు మధు, పోగుల లక్ష్మీరాజ్యం, టిఆర్ఎస్ నాయకుడు కార్యకర్తలు, మరియు, ప్రకాశం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సగరుల ఐక్యత కోసం మహా పాదయాత్ర చేస్తున్న. మార్క సురేష్‌కు సంఘీభావం తెలిపిన నటుడు టీవీ యాంకర్ రవి సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ సగరుల ఐక్యత కోసం హైదరాబాద్ నుండి అయోధ్యకు 41 రోజుల పాదయాత్ర చేస్తున్న మార్క సురేష్ సగర కు. టీవీ యాంకర్ రవి సగర సంఘీభావం తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు మనమందరం కూడా వారి పాదయాత్ర శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని ఎటువంటి ఆటంకాలు కలగకుండా దిగ్విజయంగా పూర్తి చేయాలని సురేష్ కు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకుందాం అని అన్నారు



## ఛత్రినాక పవర్స్ బాయ్స్ వినాయక మండపంలో అక్కెనపల్లి వారి పూజలు

యాదాద్రి వార్త మిర్రర్ : ఛత్రినాక శివాజీ నగర్ లో పవర్స్ బాయ్స్ వినాయక మండపంలోఅక్కనపల్లి వారి కుటుంబ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం కీ.శే బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్ రెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అక్కెనపల్లి అంజయ్య. అక్కెనపల్లి వీరయ్య ఇందిరా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వినయ్ కుమార్ రాహుల్ సాయి భగవాన్ ఉమేష్ శైలేష్ సాయికుమార్ పాల్గొన్నారు



## మానవత్వం చాటుకున్న 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ రోడ్డు ప్రమాదంలో మరణించిన తోటి కానిస్టేబుల్ కుటుంబానికి 2 లక్షల ఆర్థిక సాయం అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కానిస్టేబుల్స్.... 2011 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ విజయ్ విధి నిర్వహణ చేస్తూ ఇటీవల ఎస్.ఐ.గా ఎంపికయ్యాడు. శిక్షణలో ఉండగానే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో 2011 బ్యాచ్ లోని సుమారు 240 మందికి పైగా ఉమ్మడి జిల్లాకు చెందిన కానిస్టేబుల్స్ తమ బ్యాచ్ కానిస్టేబుల్ కుటుంబానికి బాసటగా నిలవాలని భావించి బుధవారం నల్లగొండ పట్టబంలో నివాసం ఉంటున్న మృతి చెందిన కానిస్టేబుల్ విజయ్ భార్య శ్రీలత, కుమార్తెలకు రెండు లక్షల రూపాయల నగదు అందజేశారు. విజయ్ కుటుంబానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఆమెకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వేముల మహేందర్, సతీష్, శివరాం నాయక్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఐసిడిఎస్ సిడిపిఓ తిరుమలదేవి



వార్త మిర్రర్ కోరుట్ల, సెప్టెంబర్ 8 : పౌష్టిక ఆహారం తోనే ప్రతి మనిషి సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని ఐ సి డి ఎస్ సి పి డి ఓ. జీ. వి తిరుమల దేవి అన్నారు. పోషక మాసం, పోషక అభియాన్ పై అంగన్వాడీ, ఆధ్వర్యంలో గురువారం రోజున పట్టణం లో ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్బం గా సి డి పి ఓ తిరుమల దేవి మాట్లాడుతూ నేటి ఆధునిక కాలం లో అనేక రకాల రసాయనలతో పిచికారీ చేసిన కూరలను, ఆహార దాన్యాలను, తినడం వలన అనేక రకాల అనారోగ్యసమస్యలుతలెత్తు తునాయని ఆమె తెలిపారు. పోషక మాసం లో భాగంగా, ఆహార అలవాట్ల గురించి ఇంటింటికి వెళ్లి అవగాహనా కల్పించాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్న మని ఆమె వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారన్ని, గర్భినులు, బాలింత లకు పోషక ఆహారం తయారు చేసి కేంద్రాలలో తినేలాచేస్తున్నారని వెల్లడించి నారు.పోషక అవసరాలలో అధిక శాతం మాంసకృతులు, ఐరన్, ఇవాళనేది ఐ సి డి ఎస్ లక్ష్మని తెలిపారు. ఐ సి డి ఎస్ సూపెర్వైజర్, కాసుల హేమలత, ప్రేమలత, శైని, అంగన్వాడీ టీచర్స్, చింత అరుణ, ప్రేమ, పుష్పలత, రమాదేవి, శీలం హిమగిరి, అన్నం లక్ష్మి, రెంజర్ల రాజమణి, ప్రసన్న లక్ష్మి, చింత మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ రోజా ఆధ్వర్యంలో పోషకాహార కార్యక్రమం

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండల వట్టిమర్తి గ్రామంలో పోషకాహార వార్షికోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ పోషక మాంసం సందర్భంగా పోషక విలువల గురించి అన్ని పోషకలతో కూడిన ఆహారాన్ని ప్రతిరోజు మీరు తీసుకునే ఆహారంలో ఉంటాయి వాటిలో పాలు, పండ్లు ,గుడ్లు, ఆకుకూరలు ,మొలకెత్తిన వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఆహారాన్ని గర్భిణీలు బాధితులు లభిస్తాయి దాని వల్ల రక్తహీనతను కాపాడుకోని వ్యాధినిరోధక శక్తిని పెంచుకొని పండంటి బిడ్డను జన్మనివ్వాలి వారి కేంద్రంలో అందించే పోషక విలువలు గల ఆహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి. కార్యక్రమంలో భాగంగా భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ఝాన్సీ రాణి ఎం.స్.కె .శక్తి కేంద్రం నుండి ఆడపిల్లల పుట్టనిద్దాం-ఎదగనిద్దాం చదవనిద్దాం శీర్షిక పైన ఆడపిల్లను వివశ్యత చూపకుండా ఆడపిల్ల పుడితే పెళ్లి చేయడం చదివించడం భారమని కడుపులోనే చంపేయడం జరుగుతుంది ఆడపిల్లలు అన్ని రంగాల్లో నంజు ఉన్నారని ఆడపిల్లలను భాగ్యవాహాలు చేయడం జరుగుతుంది బాల్యవివాహాలు ఆపడం మనందరి బాధ్యత అని ఝాన్సీ రాణి అన్నారు.ఈకార్యక్రమంలో పిల్లల తల్లులు,గర్భిణులు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్లు ఇవ్వాలి: టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు



కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్ ఇవ్వాలని టీపీసీసీ జువ్వాడి కృష్ణ రావు అన్నారు.కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడిన జువ్వాడి కృష్ణ రావు యాబై ఏడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ రావాలి అని జువ్వాడి కృష్ణ రావు. డిమాండ్ చేశారు. అర్హులైన వారందరు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా అందరివి పరిశీలించి అర్హులు గా ప్రకటించి అందులో కొందరిని మాత్రమే తీసుకొని మిగితవారికి ఇవ్వకపోవడం ఎంది అని అన్నారు.అదే విధంగా ఒక ఇంట్లో ఒకరికి మాత్రమే పెన్షన్ అన్న విధానం వల్ల గౌడ్ సంగం ద్వారా వచ్చే పెన్షన్ రావడం లేదు అని దీనివల్ల అనేక మంది గౌడ సోదరులు మరియు చేనేత కార్మికులు పెన్షన్లు కోల్పోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం దీనికి పరిష్కరాం చూపాలని లేని యెడల కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అని టీపీసీసీ జువ్వాడి కృష్ణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమండ్ల సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఎంబరి సత్యనారాయణ ఉన్నారు.



## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : జగిత్యాల పట్టణంలోని 25వ వార్డ్ పరిధిలో కౌన్సిలర్ అరుముళ్ల నర్సమ్మ ఆధ్వర్యంలో జరిపిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణిప్రవీణ్ చైర్పర్సన్ మాట్లాడుతూ ఆరుముల్లా నర్సమ్మ తన వార్డ్ పరిధిలోని 12 మంది గర్భిణీ స్త్రీలకు ఇంట్లో మాదిరిలాగానే ఘనంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం.గర్భిణీ స్త్రీలను నా తరపున కోరేది ఒకటే మన జగిత్యాల పట్టణంలో ఏంఎల్ఏ డా.సంజయ్ కుమార్ కృషివలన పెద్ద ఎత్తున ఎం సి హెచ్ దవాఖాన కట్టుకోవడం జరిగినది..కావున జగిత్యాల ఎం సి హెచ్ లొనే ప్రసవం చేసుకోవాలని అందులో ఉన్న అన్ని సదుపాయాలు ఉపయోగించుకోవాలని తెలుపినరు.ఇట్టి కార్యక్రమంలో యూవనాయకులు అరుముళ్ల పవన్,అంగన్వాడీ టీచర్లు అరుణ,ఫాతిమా, ఆర్ పి శారదా,వార్డ్ ఆపిసర్ శ్రీధర్,గర్భిణీ స్త్రీలు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ నవరాత్రులకు మండపాలకు తొమ్మిది రోజులు కరెంటు ఇవ్వని కేసీఆర్

## దేశానికి ఉచిత కరెంటు ఇస్తాడా: బిజెపి నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి. తెలంగాణలో ఘనంగా జరుపుకునే గణేష్ ఉత్సవాలకు నవరాత్రులు తొమ్మిది రోజులు ఉచిత కరెంటు ఇవ్వలేని ప్రభుత్వం దేశానికే ఉచిత కరెంటు ఇస్తానని అనడం ప్రజలు నమ్మరని అన్నారు. ఉప్పల లింగస్వామి. మునుగోడు నియోజకవర్గంలో గణేష్ నవరాత్రులు ఘనంగా జరుపు కోవాలని గణేష్ మండపాలకు ఆర్థిక సాయం అందజేస్తూ అన్నదాన కార్యక్రమాలకు సహకరించిన ఉప్పల లింగస్వామిని వినాయక ఉత్సవ కమిటీ వాళ్లు ఘనంగా సన్మానించారు





## శ్రీ వినాయక . ఉత్సవ కమిటీ అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్

వార్త మిర్రర్. ఆమనగల్ : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ లో గుర్రం గుట్ట కాలనీలో శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ కృష్ణ యాదవ్ సూర్య యాదవ్ సత్యం వెంకటేష్ శ్రీను ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

### రాహుల్ యాత్ర

### కాంగ్రెస్‌కు సంజీవని : జైరాం రమేష్

చెన్నై : రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ బలోపేతమవుతుందని, పార్టీకి నూతన జవసత్వాలు సమకూరుతాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ అన్నారు. ఈ యాత్ర అనంతరం పార్టీ మరింత దూకుడుగా ముందుకెళుతుందని, ప్రత్యర్థులు, భాగస్వామ్య పక్షాలు తమ పార్టీని తేలికగా తీసుకునే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.

## జోడో యాత్ర ఫలప్రదం కావాలి : ఆకుల ఇంద్రసేనారెడ్డి



చౌటుప్పల్, వార్త మిర్రర్: భారత్ జూడో యాత్ర రాహుల్ గాంధీ నేతృత్వంలో విజయవంతం కావాలని శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో డిసీసీ కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ. దేశంలోని అసమానతలను తొలగించడానికి మతోన్మాద శక్తుల నుండి దేశ ప్రజలను కాపాడటానికి ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3571 కిలోమీటర్ల జోడో పాదయాత్ర చేపట్టారని ఈ జోడో యాత్ర తో అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి ఈ దేశాన్ని కాపాడటమే రాహుల్ గాంధీ లక్ష్యమని అన్నారు. ఈ యాత్రతో మార్పు మొదలై కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.జూడో యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీకి ఆందోల్ మైసమ్మ తల్లి శక్తి సామర్థ్యాలు అందించాలని పాదయాత్ర ఫలప్రదం కావాలని ఆందోల్ మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ మైసమ్మ గుడి మాజీ చైర్మన్ మహంకాళి మైసయ్య, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మహంకాళి రాజేష్ ఖన్నా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లందగిరి భీమయ్య, ఉదరి శ్యామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మల్కా పురం గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, ధర్మాజీగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, ఖైతపురం గ్రామ శాఖ అధ్యక్షులు తగరం నాగరాజు, ఎనగంటి తండా గ్రామ శాఖ అధ్యక్షులు లింగా నాయక్, సమన్వయ కమిటీ సభ్యులు బత్తుల శ్రీహరి , చీరిక అంజిరెడ్డి, సిలువేరు వెంకటేశం, సప్పిడి లింగారెడ్డి ,బండారు ప్రభాకర్ రెడ్డి, రిక్కల మహేందర్ రెడ్డి, కళ్లెం దయాకర్ రెడ్డి, రాచకొండ భార్గవ్, ఎడ్ల రఘుమారెడ్డి, వాకిటి రవీందర్ రెడ్డి, బుర్ర దాసు గౌడ్, ఏర్రగొని నవీన్, సుక్క కృష్ణ, ఊదరి లింగయ్య, తాటి రవి, జై కేసారం ఉపసర్పంచ్ బండమీది యాదగిరి,మరగొని శేఖర్, మైలారం సైదులు, లింగంపల్లి శ్రీధర్, చేపూరి రవీందర్, ముస్తఫా,షేక్ ఖలీల్, ఎర్రగుంట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడిని దర్శించుకున్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు

కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలో ని పద్మశాలి సేవ సంఘం వినాయకుడి దగ్గర టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు పసుల కృష్ణ ప్రసాద్ ఏర్పాటు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి దగ్గర టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణ రావు, పూజలు నిర్వహించారు .



## మెప్మా ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు

కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కోరుట్ల పట్టణంలోని రామ్ నగర్ కాలనీలోని 22 వ వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్ అధ్యక్షతన గురువారం ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు బి ఫారం ద్వారా ఆధార్ కార్డు అనుసంధానం చేయడం గురించి మహిళలకు అధికారులు క్లుప్తంగా వివరించారు. అనంతరం మడవిని నరేష్ మాట్లాడుతూ ఇట్టి సమాచారం తెలుసుకున్న మహిళలు ఇతరులకు తెలియజేసి వారికి అవగాహన కల్పించి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 22వ వార్డు ఆర్పి మాధురి మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## బ్యాంకు ఉద్యోగాలు సాధించిన నలంద విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : భారతదేశంలో అతిపెద్ద ప్రయివేటు రంగ బ్యాంకు ఐ సి ఐ సి ఐ వారు ప్రఖ్యాత వార్తా పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా కు చెందిన టైమ్స్ పి ఆర్ ఓ సంస్థ ద్వారా తేదీ 6-9-2022 మంగళవారం నాడు నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో నలంద కళాశాలకు చెందిన 18 మంది విద్యార్థులు మరియు ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలకు చెందిన ఒక విద్యార్థి ఐ సి ఐ సి ఐ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలవగా విద్యార్థులను మరియు నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ ను ప్రత్యేకంగా అభినందిస్తూ జగిత్యాలలో ఇలాంటి డ్రైవ్ ల ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించడం చాలా అభినందించదగిన విషయం అని రాబోయే కాలంలో ఇలాంటి డ్రైవ్ లు ఇంకా ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

# మహా అన్నదానం కుంకుమార్చన

సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో, సంఘం అధ్యక్షులు ఆకుల ప్రేమ్ కుమార్, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, %జీ% శ్రీనివాస్ యాదవ్ గణపతికి వద్ద పూజలు నిర్వహించారు, అనంతరం మహా అన్నదాన దాతలు ఆకుల సాయికిరణ్, బి ప్రవీణ్ ల సహకారంతో అన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొద్దిసేపు భక్తులకు వడ్డించారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ఎన్ కృష్ణ, ఏ నరేష్ లక్ష్మణ్ విజయ్ నాగరాజ్, సురేష్,విజయ్, సాయి, అజయ్, కుమార్,గణేష్, సందీప్, పవన్ వంశీ తదితరులు పాల్గొన్నారు

# తల్లి గంగాపురం లక్ష్మమ్మ బాటలో నడిచిన వ్యక్తి కామ్రేడ్ లింగమయ్యగౌడ్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : సిపిఐ సిద్ధాంతాలను పార్టీని ప్రజలను నమ్ముకుని బతికిన వ్యక్తి అని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్, వారితో కలిసి ఉద్యమాలు చేసిన స్నేహితులు అన్నారు మండల కేంద్రంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కామ్రేడ్ గంగాపురం లింగమయ్య గౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.1969 తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.1970లో సిపిఐ నిర్వహించే భూ పోరాటాలలో పాల్గొంటూ 1971 లో. లింగమయ్య,గులాం రసూల్, నరేందర్ రెడ్డి, దేవానంద్, వడ్ల చారి అందరూ సిపిఐ లో చేరి,1971 లో నారాయణపురంలో నేతాజీ యువజన సంఘం ఏర్పాటు చేసిన ముఖ్యులలో ఒకరని పేర్కొన్నారు. వాళ్ల తల్లి గంగాపురం లక్ష్మమ్మ గౌడ్ తో కలిసి పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తి వార్డు సభ్యురాలుగా రెండుసార్లు గెలుపు కోసం చురుకైన పాత్ర పోషించారు. 1971 పార్లమెంట్, 1972 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యువకులు గా ప్రాంత గ్రామాల్లో క్రియాశీలకంగా ప్రచారం నిర్వహించారు. ఆయన ప్రాథమిక సహకార సంఘంలో కారోబార్ గా మూడు సంవత్సరాలు పని చేశారు. 1978 లో భూ పోరాటం లో గౌస్ ఉద్దీన్ భూస్వామి భూమి లో పేదలచే గుడిసెలు వేసిన సందర్భంలో గ్రామంలో ఘర్షణలు జరిగాయి.ఆ సందర్భంగా 1979 లో గ్రామంలో జరిగిన గుండుమియా హత్యకేసులో కామ్రేడ్ లింగమయ్య తో పాటు 33 మంది సిపిఐ సభ్యులను అక్రమంగా కేసులో ఇరికించినానారన్నారు.వారితో పాటు 4 గురికి రెండున్నర సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపారని కేసు కొట్టేసిన తర్వాత ఆర్టీసీలో కండక్టర్ గా ఉద్యోగం పొంది ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతానికి క్రియాశీలకంగా పాత్ర పోషించారన్నారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పని చేశారు.కామ్రేడ్ లింగమయ్య తల్లిదండ్రులు లక్ష్మమ్మ, రామచంద్రం పార్టీకి పెద్ద అండగా ఉంటూ, లక్ష్మమ్మ మహిళా సంఘం లోను, గ్రామపంచాయతీ సభ్యురాలుగా పని చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,పబ్బు మాధవులు,రుద్ర రాములు,దుబ్బాక భాస్కర్, కురిమిద్దె శ్రీనివాసులు,పల్లె మల్లారెడ్డి,రాపర్తి సత్యనారాయణ,చిలివేరు అంజయ్య,మొగుదల శంకరయ్య, సత్తయ్య, ముత్యాల అంజయ్య,కొండూరు వెంకటేష్,ఏరోళ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ లింగమయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో నిర్వహించిన గ్రామానికి చెందిన కామ్రేడ్ గంగాపురం లింగమయ్య గౌడ్ దశదిన కర్మ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ విచ్చేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల మనిషిగా ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు గతం నుండి సొసైటీగా చేసిన వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి,ఎంపిటిసి బచ్చన గోని గాలయ్య, చిలివేరు అంజయ్య,తెలంగాణ బిక్షం,రాచకొండ రవి,గుండమల్ల సతీష్,కొండ యాదగిరి గౌడ్,దూసరి వెంకటేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెయ్యి మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



వార్త మిర్రర్ వెల్దండ : ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు వెయ్యి మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు పేద విద్యార్థులకు అండగా ఉంటానని అన్నారు ఈ సందర్భంగా వెంకటేష్ గారు మాట్లాడుతూ మనం ఎంత ఎత్తుకు ఎదిగిన మనం మొదటి మెట్టును మర్చిపోకూడదు మిమ్మల్ని కన్న తల్లిదండ్రులను చదువు నేర్పిన గురువులను గౌరవించాలి మనకు కనిపించే దైవాలు వాళ్లే ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి నలుగురికి సహాయపడుతూ మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు మీకు చదువు చెప్పిన గురువులకు గర్వించేలా జీవించాలి మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి అది ఉన్నత విద్య వల్లనే సాధ్యం మీరు ఉన్నత విద్యలో అభ్యసించడానికి ఎటువంటి అవసరం వచ్చిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో సంవత్సరానికి ఒక కోటి ఖర్చు వ్యయంతో 558 పిల్లలను చదివిస్తున్నాము అని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే త్వరలో వెల్దండ మండలానికి ఒక మినీ అంబులెన్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండేటట్లు పర్మిషన్ తీసుకొని ఉంచుతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ గారు సర్పంచ్ భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అఖిలభారత గిరిజన మహిళ అధ్యక్షులు సుశీల ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాయక్ వాసవి క్లబ్ వెల్దండ పూరి రమేష్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అంజయ్య సార్ రవికిరణ్ మాజీ ఎంపిటిసి జంగయ్య దాసు బుచ్చిబాబు కిషోర్ జగన్ తదితరులు పాల్గొన్నారు

## పంట పొలాలు మునిగి రైతులు బాధపడుతుంటే పొలాల్లో చేపల వేటలో జనం



మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా నిడమనూరు మండలం లోని ముప్పారం వద్ద నిన్న సాయంత్రం సాగర్ ఎడమ కాలువ కు గండి పడి నిడమనూరు, నరసింహుల గూడెం గ్రామాల లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఎడమ కాలువకు గండి పడటంతో అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నీటిపారుదల అధికారులు నీటి ప్రవాహాన్ని తగ్గించడంతో కాలువల ద్వారా వచ్చిన చేపలను నరసింహుల గూడెం గ్రామాల్లోని పొలాల్లో చేరడంతో ఈ విషయం తెలిసిన జనం చేపల కోసం పొలాల్లో చేపల వేట సాగించడంతో వరద ప్రవాహం కు తోడు చేపల వేట తో ఇటీవలే నాటు పెట్టిన పంట పొలాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి రైతులు ఆందోళన చెందుతుంటే చేపలు దొరికిన వారు ఆనందంతో వెళుతున్నారు. ఈ చేపల బరువు 5 నుంచి 10 కేజీల బరువు ఉండటంతో కొంతమంది చేపలను ప్రధాన రహదారిపై అమ్మకాలు జరుపుతున్నారు

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన అభిమన్యురెడ్డి



**బ్రహ్మంగారి గుడి నిర్మాణానికి మూడు లక్షలు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి**

**అభిమన్యు రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన విశ్వబ్రాహ్మణులు**

వార్త మిర్రర్ జడ్చర్ల : బాలనగర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నిర్మాణం కోసం చొక్కంపేట ఎంపీటీసీ జడ్చర్ల నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం నిర్మాణం కొరకు మేము అడిగిన వెంటనే స్పందించి తమ వంతు సహాయంగా 3,00,000 రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. వారి భక్తితో ఇంత పెద్ద మొత్తంలో సహాయం చేసినందుకు విశ్వకర్మ సంఘం తరపున అభిమన్యు రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశరు. అదేవిధంగా ఈ యొక్క విరాళ కార్యక్రమానికి సహకరించిన బాలానగర్ మండలం వైస్ ఎంపీపీ మా సంఘం ప్రధాన సలహాదారు బ్రహ్మశ్రీ వడ్లవెంకటాచారి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం బాలానగర్ మండలం విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు

## ఘనంగా గణనాథుడికి పూజలు నిర్వహించిన చెవగొని వెంకటేష్



చౌటుప్పల్ వార్త మిర్రర్: చౌటుప్పల్ పురపాలక పరిది లోని రామ్ నగర్ కాలనీలో అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడి నవరాత్రుల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ టిఆర్ఎస్ సహాయ కార్యదర్శి మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి మెటీరియల్ సప్లై యజమాని చెవగోని వెంకటేష్ గౌడ్ కవిత దంపతులు గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణనాథుడు ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులంతా పాడిపంటలతో ఆనందంగా ఉండాలని ఆ గణనాథుడికి పూజలు నిర్వహించామన్నారు.



## రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా గణేష్ నిమజ్జనాలు

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజాపూర్ మండల కేంద్రంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలంపాటలో ఆల్లె వినోద్ కుమార్ 34 వేల రూపాయలకు వేలం పాట పాడి లడ్డు సొంతం చేసుకున్న అలాగే బజరంగ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ ఘనంగా పూజలందుకొని నేడు నిమర్జనానికి బయలుదేరింది అలాగే బజరంగ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వేలంపాటలో బుక్కరాజు 21000, మరో లడ్డు హరికృష్ణ రెడ్డి 9000 రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నర్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు



## ప్రజా ప్రస్థానం పాదయాత్రలో చిత్రపటం బహుకరిస్తున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ కల్వకుర్తి : ఈరోజు ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి గారి చిత్రపటాన్ని బహుకరిస్తున్న కల్వకుర్తి యువజన విభాగం పద్మశాలి సంఘం అధ్యక్షులు శేఖర్ నేత ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు మరియు కల్వకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ శ్రీ గౌని నర్సింహా గౌడ్ గారు, జై భీమ్ యూత్ ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది మహేష్ తదితరులు పాల్గొన్నారు



## బ్రమరంభ యువసేన సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట గ్రామంలో బ్రమరంభ యువ సేన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో దుండిగల్ మున్సిపల్ చైర్ పర్సన్ శంభుపూర్ కృష్ణవేణి కృష్ణ, కౌన్సిలర్లు బాలమణి కృష్ణారెడ్డి, మౌనిక విష్ణువర్ధన్ రెడ్డి, సునీత మురళి యాదవ్ లు గణపతికి ప్రత్యేక పూజలు చేసి, గణేష్ నవరాత్రి ఉత్సవాలు యువతలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని దుండిగల్ మున్సిపల్ చైర్ పర్సన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ పేర్కొన్నారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు చైర్మన్ కౌన్సిలర్లని ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాతలు మాధవి రమేష్ దంపతుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆకుల బాబు, అడ్వకేట్ రవీందర్ రెడ్డి, కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి వరం పేదల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం: బల్లి శ్రీనివాస్ గుప్తా

వార్త మిర్రర్ జవహర్ నగర్ : ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని 3వ డివిజన్ సీనియర్ నాయకుడు బల్లి శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం 3వ డివిజన్ కు చెందిన సుమతికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25 వేల రూపాయల చెక్కును డివిజన్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ దేయం అన్నారు. అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రారంభించడమే కాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దగ్గర చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పొలాస కిరణ్ కుమార్, జడల బాలకృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు



## వినాయకుడిని దర్శించుకున్న టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణరావు

కోరుట్ల సెప్టెంబర్ 8 వార్త మిర్రర్ : మెట్ పల్లి పట్టణంలో ని చంద్ర సేన యూత్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి దగ్గర టీపీసీసీ జువ్వాడి కృష్ణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జువ్వాడి కృష్ణ రావు మాట్లాడుతూ వినాయకుడి దయ వల్ల అందరు బాగుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగన్న , అంజిరెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, కోమిరెడ్డి లింగారెడ్డి ,అందే మారుతి ,బెజ్జారపు శ్రీనివాస్, హఫీజ్ ,యూత్ కాంగ్రెస్ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ ,కోటగిరి చైతన్య , వెంకట్ రెడ్డి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్షుడు స్వర్గి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

